క్లుప్తంగా

ఎల్ఈడీ లైట్ల వితరణ

చీపురుపల్లి: శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం కమ్మసిగడాం గ్రామంలో వెలిసిన మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ఎల్ఈడీ ట్యూబ్ లైట్లు, బల్బులను వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అందజేశారు. చీపురుపల్లికి చెందిన ఎంటీఎస్ ఉపాధ్యాయుడు కిల్లంశెట్టి సన్యాసిరావు సమకూర్చిన పది ట్యూబ్‌లైట్లు, పది బల్బులను శ్రీనివాసనాయుడు ఆలయ నిర్వాహకులకు సోమవారం అందించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి రవీంద్రనాయుడు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఎల్.ప్రభాత్‌కుమార్ పాల్గొన్నారు.

411 టన్నుల యూరియా సిద్ధం


మాట్లాడుతున్న ఏడీఏ నిర్మలాజ్యోతి

గజపతినగరం: వ్యవసాయశాఖ గజపతినగరం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న నాలుగు మండలాల రైతులకు అందించేందుకు 411 టన్నుల యూరియా సిద్ధంగా ఉందని ఆ శాఖ ఏడీఏ ఎ. నిర్మలాజ్యోతి తెలిపారు. సోమవారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచామని.. కావాల్సిన వారు నేరుగా సంప్రదించాలని సూచించారు. ఇదిలా ఉంటే సబ్ డివిజన్ పరిధిలో 25 శాతం వరినాట్లు పడ్డాయని చెప్పారు.

నిత్యావసర సరుకుల వితరణ


నిత్యావసర సరుకులు అందజేస్తున్న ముల్లు రమణ

చీపురుపల్లి: పట్టణంలోని రామాంజనేయ కాలనీకు చెందిన పి.లోవరాజు కుటుంబానికి రూ.5 వేల విలువైన నిత్యావసర సరుకులను దుర్గా మల్లేశ్వర సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ముల్లు రమణ, కుమరాం సర్పంచ్ ముల్లు రమాదేవి అందజేశారు. పేద కుటుంబంలో శుభ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గాను నాలుగు బస్తాల బియ్యం, వంట నూనె డబ్బా, తదితర సరుకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శివాజీ

దత్తిరాజేరు: మండల పరిషత్ కార్యాలయంలో ఏఓగా పని చేస్తున్న శివాజీ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పని చేస్తున్న రాజేంద్రప్రసాద్ సామర్లకోటలో జరుగుతున్న శిక్షణకు నెల రోజుల పాటు వెళ్లడంతో.. ఆయన శిక్షణ ముగిసేంతవరకు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శివాజీ వ్యవహరించనున్నారు. బాధ్యతలు స్వీకరించిన శివాజీని సిబ్బంది అభినందించారు.

అర్థమయ్యేలా బోధన

గంట్యాడ: పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించాలని ఎంఈఓ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని పెదవేమలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

బొండపల్లి: మండలంలోని రయింద్రం గ్రామం సమీపంలో గల మామిడి తోటలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్సై యు.మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టుకున్న వారి దగ్గర నుంచి రూ. 30,350 నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

గంట్యాడ: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నరవ గ్రామానికి చెందిన సుంకరి దాలమ్మ కొటారుబిల్లికి నరవకు మధ్య ఉన్న పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా ద్విచక్రవాహనం ఢీ కొట్టడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 అంబులెన్స్‌లో ఆమెను ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సహాయం



వేపాడ: వేపాడ గ్రామానికి చెందిన కిమిడి సన్యాసిరావుకు 'మన వేపాడ – మన నేస్తం' సంస్థ సభ్యులు రూ. 7,200 ఆర్థిక సాయం చేశారు. కుటుంబానికి చెందిన ఒకరు మృతి చెందడంతో దహన సంస్కారాల్లో పాల్గొన్న సన్యాసిరావు చెరువు నుంచి నీరు తెస్తూ పడిపోవడంతో కాలు విరిగిపోయింది. దీంతో శస్త్రచికిత్స చేయాల్సి రావడంతో సంస్థ సభ్యులు బాధితుడికి సోమవారం నగదు అందజేశారు.


వేపాడ: కృష్ణారాయుడుపేటలో మోసపూరిత హామీలపై వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివారావు, తదితరులు


దత్తిరాజరు: చుక్కపేటలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు


గజపతినగరం రూరల్: రంగుపురంలో కూటమి ప్రభుత్వం మోసాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అంతా మాయ, మోసం..

● మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లి రూరల్ (గరివిడి):

రాష్ట్రంలో మాయ, మోసంతో కూడిన పాలన సాగుతోందని.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రజలను నమ్మించి మోసం చేశారని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. గరివిడి మండలంలోని కోడూరు గ్రామంలో, చీపురుపల్లి మండలంలోని పత్తికాయివలస గ్రామంలో సోమవారం నిర్వహించిన 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెల్లాన మాట్లాడుతూ.. చంద్రబాబు హామీలను నమ్మి ప్రజలు ఓటేస్తే అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కుల, మత, వర్గ బేధాల్లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ వంద శాతం అమలు చేసిన ఘటన జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారున. 2024 ఎన్నికల సమయంలో కూటమి నాయకులు సూపర్‌సిక్స్ హామీల పేరుతో ప్రజలను నమ్మించి, తీరా అధికారంలోకి వచ్చాక హామీలను గాలికొదిలేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదమూడు నెలలు గడిచినా నేటికి


గరివిడి మండలంలోని కోడూరు గ్రామంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

కూడా ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయిందని ఆరోపించారు. అన్నదాత సుఖీభవ, 50 ఏళ్లకే పెన్షన్లు, ఉచిత బస్సు, ఆడబిడ్డనిధి పథకాల సంగతేంటని ప్రశ్నించారు. చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ గరివిడి మండల అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వరరావు, స్థానిక నాయకులు గేదెల ఆదినారాయణ, గవిడి సన్యాసి, గేదెల శంకరరావు, కొండపాలెం మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, పలు పంచాయతీల ఎంపీటీసీ సభ్యులు కడుమల రాంబాబు, రఘుమండ శ్రీదేవి, యల్లంటి పోలీస్‌నాయుడు, ముద్దాడ రమణ.. చీపురుపల్లి మండల నాయకుడు, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, మండల అధ్యక్షుడు మీసాల వరహాలనాయుడు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ, రైతు విభాగం జాయింట్ సెక్రటరీ దన్నాన జనార్దన్, బెల్లాన త్రినాథ్, కొంచాడ శ్రీనివాసరావు, ఎంపీఎస్ఎన్.రాజు, ప్రజలు పాల్గొన్నారు.

'కూటమి' కొంప కూల్చేసింది.

శృంగవరపుకోట: మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారని ఆశించి అధికారం ఇస్తే కూటమి సర్కారు కొంపలు కూల్చేసిందని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట పట్టణంలో, బొడ్డవర పంచాయతీ పరిధిలోని బొడ్డపాడులో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్ నేతృత్వంలో 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కడుబండి, తదితరులు ఇంటింటికీ వెళ్లి కూటమి మోసాలను వివరించారు. ఎన్నికల హామీలను అమలు చేయకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయినదీ తెలియజేశారు. అధికారం ఉన్నా, లేకున్నా జగన్ నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు మమ్ములూరి వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, వాకాడ రాంబాబు, షేక్ రహ్మాన్, సాంబరాజు, సన్యాసిదేముడు, బాబూరావు, రామకృష్ణ, సర్పంచ్ తగరంపూడి రమణ, పదాల ధర్మారావు, కె.అప్పయ్య, కె.జయశంకర్, ఎం.శంకర్, మజ్జి శేఖర్, జె.భాస్కరరావు, కె.రంగా, అప్పల ఈశ్వరరావు, షేక్ స్వామి, యలమంచిలి అప్పారావు, వాకాడ సతీష్, రమేష్, చక్రి, పెంట గణేష్, శివాజీ, తదితరులు హాజరయ్యారు.

చంద్రబాబు పాలన అంతా మోసం..

బొండపల్లి: మండలంలోని గరుడుబిల్లి, వేంద్రం, ఒంపల్లి గ్రామాలలో ఎంపీపీ చల్లా చలంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' కార్యక్రమాలు నిర్వహించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంపై వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహంతి రమణ, సాలపు పెంటంనాయుడు, బి. జగదీశ్, జి.సతీష్, ఎం.చలంనాయుడు, సర్పంచ్‌లు కర్రోతు శ్రీనివాస్, లండా నారాయణమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వం విఫలం..

దత్తిరాజరు: సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఎంపీపీ గేదెల సింహద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాపాక క్రిష్ణార్జున అన్నారు. మండలంలోని గుచ్చిమి, చుక్కపేట, దత్తి, సరయ్యవలస, పోరలి, చౌదంతివలస, తాడేందొరవలస, మరడాం గ్రామాలలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు కడుబండి రామునాయుడు, చుక్క మురళి, గెద్ద దాలినాయుడు, నేరేడుబిల్లి గురునాయుడు, మిత్తిరెడ్డి ధనలక్ష్మి, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, నాయకులు మహదేవ్ ఫణీంద్రుడు, మండల శ్రీను, సుమల శ్రీను, ఆల్తి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ బాబు మోసాలు..

గజపతినగరం రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు చేసిన మోసాలను ఇంటింటికీ వివరిస్తామని జెడ్పీటీసీ సభ్యుడు గార తవుడు అన్నారు. మండలంలోని రంగుపురం, ఎం. కొత్తవలస, రామన్నపేట గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరపడ్డాయన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, మండల నాయకులు కె.పైడపునాయుడు, బి.త్రినాథరావు, కర్రి లక్ష్మణరావు, పొట్నూరు సూరినాయుడు, సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు

మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట..

కొత్తవలస: ఎన్నికలకు ముందు నోటికొచ్చిన అబద్ధాలు చెప్పడం.. గెలిచిన తర్వాత మాట తప్పడం చంద్రబాబునాయుడుకు వెన్నతో పెట్టిన విద్య అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి నెక్కల నాయుడు బాబు అన్నారు. మండలంలోని గనిశెట్టిపాలెం, గులివిందాడ, సంతపాలెం, దెందేరు గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు పెంచారని ఆరోపించారు. మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఇదిలా ఉంటే స్థానిక మహిళలు పలు అంశాలపై ప్రభుత్వం తీరును నిరసించారు. పలు సమస్యలను వైఎస్సార్‌సీపీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమాల్లో ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు నెక్కల శ్రీదేవి, మాజీ ఎంపీపీ గొరపల్లి శివ, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుండా మోసం..

లక్కవరపుకోట: ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కూటమి నాయకులు ప్రజలను మోసం చేశారని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని లచ్చింపేట, రేగ, భూమిరెడ్డిపాలెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీలను తుంగలోకి తొక్కారని ఆరోపించారు. ఎంపీటీసీ సభ్యులు భూమిరెడ్డి స్వామినాయుడు, యడ్ల కిశోర్‌కుమార్, పార్టీ నాయకులు బోకం అప్పారావు, కొట్యాడ మహేష్, తూర్పాటి అప్పలరాజు, సీర తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో..

వేపాడ: కూటమి నాయకులు మోసపూర్తి హామీలతో ప్రజలను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కుమ్మపల్లి, కృష్ణారాయుపేట గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు జగ్గబాబు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.. హామీలు అమలు చేయని కూటమి నాయకులను నిలదీయాలన్నారు. ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత బస్సు లాంటి పథకాలు అమలు చేయకపోవడం వల్ల ప్రజలు ఎంతో నష్టపోయారని చెప్పారు. ఉచిత గ్యాస్, తల్లికి వందనం డబ్బులు పడలేదని పలువురు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, ఆయా గ్రామ సర్పంచ్‌లు నౌడు అరుణ, బాలబాబు, మురిపిండి గంగరాజు, జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, నౌడు శ్రీను, నిరుజోగి శ్రీను, కేదారి శ్రీను, కోలా సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మోసపోయారు..

గంట్యాడ: సూపర్ సిక్స్ అంటూ కూటమి నేతలు చెప్పిన మాయ మాటలకు ప్రజలు మోసపోయారని జెడ్పీటీసీ సభ్యుడు వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ అన్నారు. మండలంలోని కొర్లాం, గింజేరు గ్రామాల్లో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు జాగరపు అప్పారావు, ఉపాధ్యక్షుడు వర్రి మల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి జాగరపు సత్యారావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు కె. విజయ్, ఉపాధ్యక్షుడు పాటుపురెడ్డి వెంకటరావు, పార్టీ నాయకులు కృష్ణంరాజు, చప్పశ్రీను, చప్ప చిన్న పాల్గొన్నారు.


గంట్యాడ: కొర్లాంలో కూటమి ప్రభుత్వ మోసాలను వివరిస్తున్న నరసింహమూర్తి, జైహింద్‌కుమార్, తదితరులు


ఎస్.కోట: బొడ్డవరలో ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న కడుబండి, హైమావతి, తదితరులు


కొత్తవలస: సంతపాలెంలో మహిళలతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి నెక్కల నాయుడుబాబు, తదితరులు


బొండపల్లి: గరుడబిల్లిలో బాబు మోసం గురించి వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ప్రజల కోసం పని చేయాల్సిందే..

•ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

శృంగవరపుకోట: ప్రజల సౌకర్యం కోసం ప్రధాన రహదారిని బాగు చేయాల్సిందే.. ఇందులో ఎలాంటి రాజకీయాలకు అవకాశం ఇవ్వకండి.. ప్రజలందరి క్షేమం కోసం అధికారులు పనులు చేయాల్సిందే.. మూడు ధపాలు ఎమ్మెల్యేగా పని చేసిన నాకు ఎస్.కోట ప్రధాన రహదారి చూస్తే సిగ్గేస్తోందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఎస్.కోట ప్రధాన రహదారిలో పేరుకుపోతున్న మురుగునీటి సమస్య పరిష్కారం కోసం అన్ని శాఖల అధికారులతో సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తక్షణమే పనులు ప్రారంభించి రోడ్డుకిరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న 30 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో డ్రెయిన్ల పనులు ప్రారంభించాలని. రూ. 65 లక్షల డీఎంఎఫ్ మంజూరుకు కలెక్టర్‌తో మాట్లాడతానని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆర్అండ్‌బీ, పీఆర్, రెవెన్యూ, మండల పరిషత్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సతీష్, ఆర్అండ్‌బీ జేఈఈ సురేష్, పీఆర్ జేఈ సత్యనారాయణ, ఈఓపీఆర్‌డీ లక్ష్మి, ఈఓ అనురాధ, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాణించిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు



విజేతలను అభినందిస్తున్న స్పార్టన్ యాజమాన్య ప్రతినిధులు

శృంగవరపుకోట: ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పట్టణానికి చెందిన స్పార్టన్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు రాణించి పలు పతకాలు సాధించారని అకాడమీ వ్యవస్థాపకులు డీవీ సూర్యనారాయణ, విజయరామరాజు తెలిపారు. ఈ మేరకు క్రీడాకారులను సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలు విభాగాల్లో పాల్గొన్న అకాడమీ క్రీడాకారులు మోక్షిత, యస్.యశోవర్ధన్, కె.చార్విక్, జి.హర్షవర్ధన్‌నాయుడు, కె.అభిషేక్‌రాజులు అండర్ –11, అండర్–13 విభాగాల్లో సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో విజేతలుగా నిలిచారన్నారు. వీరు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. అనంతరం క్రీడాకారులను, కోచ్ మోహన్‌రాజ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బోని ఈశ్వరరావు, కర్రి రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నిరసన ర్యాలీ

శృంగవరపుకోట: పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల కమిటీ నేతృత్వంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఎస్టీ బాలికల వసతిగృహం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హాస్టల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ చేపట్టి, స్థానిక దేవీ జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వి.చినబాబు మాట్లాడుతూ.. వసతిగృహంలో తిష్ట వేసిన సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు కోరినా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించని ఎడల ఉద్యమం చేపట్టక తప్పదన్నారు. కార్యక్రమంలో పి.రమేష్, వి.భారతి, పి.రత్న, అనిత, షీలా, వసంత, మేఘన, మణి, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకెళ్దాం..

చీపురుపల్లి రూరల్ (గరివిడి): గరివిడిలో గతంలో మాదిరిగా సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు సాగుదామని విశ్వభారత్ సేవాట్రస్ట్ చైర్మన్ బలివాడ రమేష్ అన్నారు. గరివిడిలోగల వి.గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో రీయూనియన్ ఆఫ్ గరివిడి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన భవిష్యత్ ప్రణాళిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గరివిడిలో ఉండే ప్రజలకు వాకింగ్, జాగింగ్ చేసుకోవడానికి.. యువకులు రన్నింగ్, గేమ్స్ ఆడుకోవడానికి గ్రౌండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు.

పారదర్శకంగా రికార్డుల నిర్వహణ


మెరకముడిదాం: గర్భాంలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న మండల ప్రత్యేకాధికారి, డీపీఓ మల్లికార్జునరావు, ఏఓ శ్రావణితేజ, తదితరులు

గజపతినగరం: ఎరువులు, పురుగు మందులు విక్రయించిన దుకాణదారులు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్ రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్, శివశక్తి ఆగ్రో కెమికల్స్, మన గ్రోమోర్ దుకాణాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో లొసుగులుంటే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విక్రయాలు చేపట్టాలన్నారు. రైతులకు అవసరం లేని ఎరువులు అంటగట్టే ప్రయత్నం చేయకూడదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాలుగు మండలాల సబ్ డివిజనల్ ఆఫీసర్ వాణీశైలజ, వ్యవసాయ శాఖ ఏడీఏ నిర్మలాజ్యోతి, మండల వ్యవసాయశాఖాధికారి పి.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

జామి: మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మండల ప్రత్యేకాధికారి కె.కుమారస్వామి, ఎంపీడీఓ ఎన్.అప్పలనాయుడు, వ్యవసాయ శాఖ ఏడీఏ భానులత సోమవారం తనిఖీ చేశారు. జామి, అన్నంరాజుపేట, భీమసింగి, అలమండ గ్రామాల్లో ఉన్న దుకాణాలను తనిఖీ చేసి రికార్డులు, నిల్వలపై ఆరా తీశారు. మండలానికి సంబంధించి యూరియా 204 మెట్రిక్ టన్నులు, డీఏపీ 50 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 90 మెట్రిక్ టన్నులను రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని చెప్పారు. డీలర్లు ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏఓ పూర్ణిమ, ఏఈఓ అహ్మద్ పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

గంట్యాడ: ఎరువులు అధిక ధరలకు విక్రయించినా.. అనవసరంగా ఇతర ఎరువులు అంటగట్టినా డీలర్లపై చర్యలు తప్పవని మండల ప్రత్యేకాధికారి ఎ. దినకరన్ స్పష్టం చేశారు. మండలంలోని కొటారుబిల్లి జంక్షన్‌లో ఉన్న వేంకటేశ్వర జనరల్ స్టోర్స్, బాలాజీ స్టోర్స్, గ్రోమోర్ ఎరువుల దుకాణాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎరువులను బ్లాక్‌కు తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఓ శ్యామ్‌కుమార్, ఏఈఓ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నిల్వల పరిశీలన..

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురం, దత్తిరాజేరు, చినకాదలో గల ఎరువుల దుకాణాలతో పాటు పోరలి పీఏసీఎస్‌లో గల ఎరువుల నిల్వలను మండల ప్రత్యేకాధికారి, ఐసీడీఎస్ పీడీ విమలారాణి సోమవారం పరిశీలించారు. ఏఓ అనురాధతో కలిసి ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు కావాల్సిన యూరియా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

చర్యలు తప్పవు..

మెరకముడిదాం/శృంగవరపుకోట/లక్కవరపుకోట: ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మెరకముడిదాం మండల ప్రత్యేకాధికారి మల్లికార్జునరావు, ఎస్.కోట మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి. రవికిరణ్, లక్కవరపుకోట మండల ప్రత్యేకాధికారి యు. మాణిక్యాలనాయుడు అన్నారు. ఆయా మండలాల్లో గల ఎరువుల దుకాణాలను పరిశీలించి, రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమాల్లో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


జామిలో ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న అధికారుల బృందం


ఎస్.కోట: ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు


దత్తిరాజేరు: పొరలి పీఏసీఎస్‌లో ఉన్న ఎరువులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి జిల్లా ఐసీడీఎస్ పీడీ విమలారాణి


లక్కవరపుకోట: సోంపురం జంక్షన్‌లో గల ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న మాణిక్యాలనాయుడు